
# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

# భస్మాసుర హస్తం

- 3 గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్
- 10 హెచ్‌పీ మోటర్లతో సరిపోతదని ఉచిత సలహా
- హస్తం పార్టీ నేతల మాటలపై రైతన్న ఆగ్రహం
- నువ్వొద్దు.. నీ కరెంటొద్దంటూ నినాదాలు
- ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్న ఉమ్మడి జిల్లా కర్షకులు

# పహాణీలొస్తే పరేషానే..

- పట్వారీ, పటేల్‌గిరి వస్తే ఎన్నటి కష్టాలే..
- కేసీఆర్ ప్రవేశపెట్టిన పోర్టల్‌కే జై కొడుతున్న కర్షకులు
- అక్రమ రిజిస్ట్రేషన్లకు ఆస్కారమంటూ కన్నెర్ర
- కుతంత్రాలు పన్నుతున్న కాంగ్రెస్
- రెవెన్యూ సంస్కరణలకు ఆగిపోయే ప్రమాదం
- ధరణిపై రేవంత్ మాటలకు రైతన్న ఆగ్రహం



## పట్టా మార్పిడి ఇబ్బందులు తప్పవు



ధరణి వచ్చినంక భూములకు భద్రత పెరిగింది. అట్లే ధర కూడా పెరిగినయ్. గతంల పట్వారులు పట్టా మార్పిడి కోసం ఎంతో ఇబ్బంది పెట్టేవారు. రెండున్న కాడ మూడు రాసి ఇదేంది అంటూ రైతులను గోసపెట్టి లంచాలు తీసుకునేటోళ్లు. వాళ్ల చుట్టూ తిరిగి తిరిగి చెప్పులు అరిగేవి. ఇప్పుడు ఆ గోస లేదు. తెలంగాణ వచ్చినంక రైతులు బాగుపడుతున్నారు. 24గంటల కరెంటుతోపాటు రైతుబంధు పైసలతో రందిలేని వ్యవసాయం చేస్తున్నరు. ధరణి ఉండడం వల్ల రైతు తన వేలిముద్ర పెట్టి పేరు ఎక్కించుకుంటున్నారు. మాన భూమి మనకు తెల్వకుండా వేరే వారి పేరుమీద మారే అవకాశం లేదు. ధరణి మీద నాకు నమ్మకం ఉంది.

**- తూం కృష్ణ, వెంకటోనిపల్లి, గద్వాల మండలం**

## మా జీవితాలు ఆగమైతయ్..



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి న తర్వాత రైతు రాజయ్యిం డు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక ధరణి తీసుకొచ్చి రైతులకు చాలా మంచి చే సింది. అప్పట్ల రైతు భూమి ని తన పేరు మీద మార్చు కోడానికి అధికారుల చుట్టూ నెలలు తరబడి చెప్పులరి గేలా తిరిగేవాడు. కానీ ధర ణి వచ్చినంక నిమిషాల్లో రైతు పేర ఖాతా మార్పు అవుతుంది. కాంగ్రెస్ హ యాంలో వీఆర్వోలు ఉన్నప్పుడు భుమి రైతు పేరుమీద ఎక్కించుకునేందుకు చాలా ఇబ్బంది పడేవాడు. రూ.5వేలు, రూ.10వేలు ఖర్చు పెట్టుకొని వాళ్ల పేర్ల మీద చేసుకోనిక్కె ఎన్నో తిప్పలు పడేవారు. వీఆర్వోలు ఒకరి పొలాన్ని ఇంకొకరి పేరు మీద రాసేవారు, సర్వే నెంబర్లు తారుమారు చేస్తూ రైతులను అయోమయానికి గురి చేసేవారు. ధరణి యాప్ రావడం, వీఆర్వోలను తీసెయ్యడంతో చాలా బాధలు తప్పనయ్. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ధనవంతులను రెండు రకాలుగా పోల్చేవారు. లక్షాధికారి, కోటీశ్వరుడిని.. కానీ తెలంగాణ వచ్చినంక ప్రతి రైతు లక్షాధికారి, కోటీశ్వరుడయ్యాడు. అందుకు కారణం మన భూమికి పదేళ్లలో విలువ పెరగడమే. సీఎం కేసీఆర్ ప్రభుత్వం జలవనరుల విధానం, 24గంటల కరెంటు సరఫరాతో భూముల రేట్లు అమాంతం పెరిగాయి. ఆంధ్రా, కర్ణాటక, మహారాష్ట్రలో ఎకరం భూమి రూ.3లక్షల నుంచి రూ.10లక్షలు పలుకుతుంటే తెలంగాణలో మాత్రం రూ.20లక్షలకు పైమాటే. మన జీవితాల్లో ఇంతకుమించిన అభివృద్ధిని ఏ నాయకుడు తీసుకురాగలడు. అదేవిధంగా గిట్టుబాటు ధరకంటే అధికరేటుకి రైతు తన పంటను అమ్ముకోగలుగుతున్నాడు. ఇంతకంటే ఇంకేం కావాలి? రైతేరాజు అన్న మాట తెలంగాణ రాష్ట్రంలో నిజమవుతున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం కాకుండా ఇతరులు అధికారంలోకి వస్తే రైతుల జీవితాలు ఆగమాగం అవుతయ్.

**- ప్రవీణ్‌రెడ్డి, యువరైతు, దువాసిపల్లె, ఎర్రవల్లి మండలం**

## అప్పటికంటే దారుణ పరిస్థితులు ఎదుర్కోవల్సిందే..



ధరణి రాకముందు రెవె న్యూ శాఖలో వీఆర్వోలు చాలా పవర్ ఫుల్. వీరు గ్రామాల్లో పెత్తనం చెలాయి స్తూ రైతుల ను ఇబ్బందులకు గురి చేశారు. ఒకరి భూమి మరొకరి పేరున రాసి బాధ లకు గురిచేసింద్రు. అంతెం దుకు ఇటిక్యాల శివారులో నాకున్న 17 ఎకరాల భూమి చిన్న బిట్లుగా ఉండె. అందులో కొన్నింటి ని స్థానిక వీఆర్వోలు వేరే రైతుల పేరున చేశారు. కాస్తో కూస్తో చదువున్న వాణ్ణి.. నా భూమినే మాయం చేసే ప్రయత్నం చేశారంటే చదువురాని అమాయకులను ఎంతమందిని మోసం చేశారో. నాకు జరిగిన అన్యాయాన్ని సరిచేసుకోవడానికి నాకు అయిదునెలలు పట్టింది. దానికోసం నేను అన్ని పనులు వదులుకొని రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగితే పని అయ్యింది. నాకు తెలిసిన రైతు ఒకాయన ఏడేండ్లు తిరిగితే కాని తన పని కాలేదని నాకు చెప్పిండు. దీన్ని బట్టి అధికారులు రైతుల జీవితాలతో ఏవిధంగా ఆడుకున్నారో మనకర్థమవుతుంది. తెలంగాణ వచ్చినంక కేసీఆర్ ప్రవేశపెట్టిన ధరణితో రైతులకు ఎంతో మేలు. ఎప్పుడు వెళ్లి ఆన్‌లైన్‌లో చూసుకున్నా భూమి వివరాలు కనబడతాయి. ఎలాంటి భయం లేకుండా రైతులు తమ భూమి హక్కులను కలిగి ఉండే సౌకర్యాన్ని ప్రభుత్వం మనకు కల్పించింది. ధరణి ఎత్తేస్తే అప్పటికంటే దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

**- విష్ణువర్ధన్‌రెడ్డి, నక్కలపల్లె, ఇటిక్యాల మండలం**

## మళ్లీ అధికారుల కాళ్లు పట్టుకోవాల్నా..?

కాంగ్రెస్ పాలనలో రెవెన్యూ, ఎమ్మార్వో ఆఫీసులంటేనే భయ మేసేది. పంట నష్టపరిహా రం రాయాలన్నా, భూమి గురించి ఏమైనా వివరాలు కావాలన్నా ఎవ్వనికీ తెల్వకుండ వీఅర్వోను కలిసేది. అంతోఇంతో ఇచ్చి సొం త భూమి వివరాలు కూడా దొం గలాగ తెల్సుకోవాల్సి వచ్చేది. కేసీఆర్ ప్రభుత్వం వీఆర్వో వ్యవ స్థను రద్దుచేసి ధరణి తీసుకొచ్చిన తర్వాత రైతుకు రెవెన్యూ ఆఫీసుపై భయం పోయింది. ఇప్పుడు భూమి వివరాలు దర్జాగా చూసుకుంటున్నం. అంతేకాదు మా పాస్‌బుక్కులు బయట తనఖా పెట్టి అప్పులు తెచ్చుకొని కూడా ధైర్యంగా ఉంటున్నం. ఎందుకంటే రైతు లేకుంటే భూమి అవతలోని పేర ఎక్కదు. ఫోన్ నంబర్ లింక్ ఉంటది కాబట్టి మనకు వెంటనే మెసేజ్ వస్తది. ఏం జరిగింది అనేది క్షణాల్లో తెల్సిపోతుంది. ధరణి వచ్చినక్క రైతుబంధుకు ఇక్కట్లు లేవు. రైతు మరణిస్తే అధికారులే ఇంటికొచ్చి రాసుకుపోయి ఐదురోజుల్లో బీమా సొమ్ము ఇంటికొచ్చేలా చేసిండు కేసీఆర్. రైతు అధికారుల చుట్టూ తిరగకుండా ఉండడానికి ధరణే కారణం. ఒకవేళ కాంగ్రెస్ గాన గెలిస్తే ధరణిని ఎత్తేస్తుంది. మళ్లీ రైతులు అధికారుల కాళ్లు పట్లుకోవడం, పైరవీకారుల చుట్టూ తిరగనిక్కె రేవంత్‌రెడ్డి ఇట్ల చేస్తున్నడు. కాబట్టి మేమంతా కేసీఆర్‌కే అండగా ఉంటం. ఆఫీస్ చుట్టూ తిరిగే అవసరం మాకొద్దు. ధరణే కావాలి. మా భూమిపై మాకు భరోసా ఉండాలి.

**-పటేల్ భీంరెడ్డి, నెట్టెంపాడు, ధరూర్ మండలం**



## రైతుల బతుకు ఆగమైతది..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ధరణిని తీసేస్తే రైతు బతుకు ఆగమైతది. రెవెన్యూ, పట్వారీ, ప టేల్ వ్యవస్థ తీసుకొస్తమని గట్టిగ చెప్తున్నరు. వారు అధికారంలోకి వస్తే రైతులు ఆగం కావా ల్సిందే. ధరణి వచ్చినంక రికార్డులు భద్రంగా ఉన్నాయి. రైతుల భూములకు రక్షణగా ధరణి నిలిచింది. దీన్ని తీసేస్తే వాళ్లకు ఏం లాభం వస్తదో అర్థమైతలేదు కానీ మాకైతే తిప్పలు తప్పవు. కౌలుదారు, అనుభవ దారు కాలం ప్రవేశ పెడ్తమంటు న్నరు. గతంలో రికార్డులు సరిగ్గా లేక రైతుల మధ్య కొట్లాట లొచ్చేవి. ఇప్పటికీ కొందరు కోర్టుల చుట్టూ తిరుగుతున్నరు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు భూమా త రికార్డు ప్రవేశపెడితే భూ రికార్డులన్నీ పాత పద్ధతిలోకి వెళ్లి వ్యవస్థ అస్తవ్యస్తమైతది. ధరణి వల్ల కలిగే నష్ట మేందో రైతులకు వాళ్లే తెలి య జేస్తే బాగుండు. బుద్ధున్న ఏ నాయ కుడు ధరణి తీసే యాల నుకోడు. కాంగ్రెస్ నాయకుల మాటలు చూస్తుంటే ఆ పార్టీ నాయకుల కు రైతుల గురించి, వ్యవసాయం గురించి అవగా హన లేనట్లుంది. తెలివున్నోళ్లయితే రైతుల ను ఇబ్బంది పెటరు. ధరణి తీసేయడం ముమ్మాటికి రైతు వ్యతిరేక చర్యే. ధరణి పేరుతో ముఖ్యమంత్రి కేసీఆర్ భూముల కు భద్రత కల్పించిండు. మా బొటనవేలి తో ముద్ర వేస్తే తప్పా ఇంకొ కరికి భూమి బదిలీ కాదు. ఇంత మంచి వ్యవస్థను కాంగ్రెస్ తప్పు పడు తుంది. పాత పద్ధతి అమలులోకి తెస్తే పట్వారీలు చేసే తప్పు లకు రైతులు బలి కావాల్సి వస్తుంది. కాంగ్రెస్‌కు పోయేకాలం వచ్చింది.

**-సోమశేఖర్‌రెడ్డి, కాకులారం, గద్వాల మండలం**



## ధరణి తీసేస్తే రికార్డులు తారుమారైతయ్

సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణి పోర్టల్‌తో దళారీ వ్యవస్థ కనుమరుగైంది. ధరణి వచ్చాక ప్రతి రైతుకు సంబంధించిన భూమికి భద్రత కలిగింది. భూ రికార్డులు భద్రంగా ఉన్నయ్. కాంగ్రెసోళ్లు చెప్పినట్లుగా భూమాత వస్తే రైతులకు మళ్లీ కష్టాలొస్తయి. భూ సమస్యలు, పంటల సాగు అన్నీ ఇబ్బందులే. ధరణి తీసేస్తే రికార్డులు తారుమారైతయ్. మళ్లీ దళారులొస్తరు. తెలంగాణ వచ్చినంక రైతులు బాగుపడుతున్నరు. కాంగ్రెస్‌ను రైతులు, ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. మళ్లీ బీఆర్ఎస్ సర్కారే రావాలి. రైతులకు అండగా ఉండేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.

**-అంగాదుడు, రైతు, అయిజ మండలం**



## మళ్లీ దళారులొస్తరు..



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణితో దళారులు, మధ్యవర్తులు కనిపించట్లేదు. ఆన్‌లైన్ కావడంతో తాసీల్దార్ కార్యాలయంలో క్షణాల్లో పనైపోతుంది. ప్రస్తుతం రైతులంతా సంతోషంగా ఉన్నరు. భూ రికార్డుల సమస్యలు తప్పాయి. కాంగ్రెస్ నాయకులు ధరణి తీసేస్తమని చెబుతున్నరు. అలా అయితే మళ్లీ పాత రోజులే వస్తయ్. భూ రికార్డులు తారుమారై ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తది. మఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి పోర్టర్ ద్వారా పట్టాదారు పాస్‌పుస్తకాలు ప్రతి రైతు చేతికి అందాయి. దీంతో సక్రమంగా రైతుల ఖాతాల్లో రైతుబంధు జమైతుంది. ధరణి వచ్చాక భూ సమస్యలు తీరి ప్రశాంతంగా ఉన్నం. ధరణి తీసేస్తే మళ్లీ పాత రోజులే. మా మద్దతు బీఆర్ఎస్ పార్టీకే.

**- గోపి, వెంకటాపురం, కేటీదొడ్డి మండలం**

## పావెకరం కూడా తడవదు..



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలన డం విడ్డూరంగా ఉంది. రైతుల బా ధలు, కష్టాలు రేవంత్‌కు ఏం తెల్సు. రైతుబిడ్డ అయిన సీఎం కేసీఆర్ రైతులను అన్ని విధా లుగా ఆదుకున్న డు. దేశంలోనే వ్యవసాయానికి 24 గం టలు ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక సీఎంగా కేసీఆర్ నిలిచిండు. రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కాబట్టి మా బాధలు తెల్సుకొని మాకు మేలు చేస్తున్నడు. 3గంటలు కరెంటిస్తే ఎంత పొలం తడుస్తది. కనీసం పావెకర కూడా తడవదు. 10హెచ్‌పీ మోటర్ వేయమంటడు. దానికి శానా ఖర్చయితది. బావిలోని నీళ్లు చాలక పోయేవి. 10 హెచ్‌పీ మోటర్ వేస్తే ఖాళీ మోటర్ రన్ ఐతది. కాబట్టి 3, 5 హెచ్‌పీ మోటరే మేలు.

**- శ్రీనివాసులు, రైతు, సంకాపురం, అయిజ మండలం**

## రైతులు మళ్లీ వలసెళ్లక తప్పదు..

గతంలో ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు వ్యవసాయానికి 7 గంటల కరెంటిచ్చేవారు. ఉదయం 3 గంటలు, రాత్రి 4గంటల కరెంట్ మాత్రమే ఇచ్చేవారు. ఆ కరెంట్ కూడా సక్రమంగా ఇయ్యకపోయే ది. అందుకే కరెంటు వస్తదని చెప్పి పగలు, రాత్రి తేడా లేకుండా బావులు, బోర్ల కాడ ఉంటుంటిమి. కరెంట్ వచ్చిపోతుంటే పారిన మడులే మళ్లీ, మళ్లీ తడిసేవి. అయితే తెలంగాణ వచ్చినంక కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మాకు శానా మేలు జరిగింది. ఆయన వ్యవసాయానికి వెన్నెముకగా నిలిచాడు. 24 గంటల పాటు విద్యుత్ ఇస్తున్నడు. ఇప్పుడు మేం పగటిపూట పంటకు నీళ్లు పెట్టుకొని రాత్రి పూట ప్రశాంతంగా ఇంటికాడ పండుకుంటున్నం. నిరంతరం కరెంట్ ఉండడంతో సాగు విస్తీర్ణం కూడా పెరిగింది. లో వోల్టేజీ సమస్య లేదు కాబట్టి ట్రాన్స్‌ఫారాలు చెడిపోతలేవు. కాంగ్రెసోళ్లు 3 గంటల కరెంటిస్తే మళ్లీ రైతు అర్ధెకర, ఎకర కూడా సాగు చేయలేడు. వీరి అధికారంలోకి వస్తే మాత్రం రైతులు మళ్లీ వలసెళ్లక తప్పదు.



**- తిమ్మప్ప, రైతు, మల్దకల్, జోగులాంబ గద్వాల**

## వాళ్లియ్యరు.. ఇచ్చే వాళ్లను ఇయ్యనియ్యరు..



గతంలో రాత్రుళ్లు పొలానికి నీళ్లు పెట్టని క్క వెళ్లి విష పురుగుల బారిన పడేవాళ్లం. తెలంగాణ రాష్ట్రం వచ్చి కేసీఆర్ సీఎం అయినంక 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తుండు. ఎప్పుడు అవసరమైతే అప్పుడు పొలానికి పోయి మోటర్‌తో నీళ్లు పారిచ్చు కుంటున్న. కాంగ్రెసోళ్లు మూడుగం టల కరెంటు సరిపోతుందం టు న్నరు. అదెలా సరిపోతది. ఎప్పుడు ఇస్తరు? ఇస్తే ఒకేసారి రైతులందరు మోటర్లు ఆన్ చేస్తే లోడ్ పడి ట్రాన్స్‌ఫారాలు కాలిపోతయ్ కదా? వాళ్ల పాలనలో కరెంటు ఎప్పుడు వస్తదో ఎప్పుడు పోతదో తెల్వకుండె. ఎక్కువగా రాత్రిళ్లే వచ్చేది. పెద్ద పెద్ద మోటర్లు బిగించుకోవడంతో ట్రాన్స్‌ఫార్మ ర్ల మీద లోడు పడి తొందరగా కాలిపోయేవి. అవి రిపేరు చేయడానికి రోజులు పట్టేది. మమల్ని పట్టించుకునే వారు లేకుండె. రైతులే తీసుకుపోయి ఖర్చు పెట్టుకుని రిపేర్ చేయించుకునేవారు. ప్రస్తుతం వ్యవసాయానికి ఇచ్చే 24 గంటల ఉచిత కరెంటు వల్ల మాకు మేలు జరుగుతుంది. కరెంటు మీద ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం అంటే రైతులను వ్యతిరేకిస్తున్నట్లే. రైతుల మీద ఏమాత్రం ప్రేమ ఉన్నా 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ మీద కామెంట్ చేయకపోవుడే వారికి మంచిది. వాళ్లు ఇయ్యరు, ఇచ్చే వారిని ఇవ్వనివ్వరు. రాజకీయ ప్రయోజనాల కోసం దేశానికి అన్నం పెట్టే రైతులను ఇబ్బందులకు గురి చేయకండి. 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చే గవర్నమెంటు ఒక్క బీఆర్ఎస్సే. రైతులు సీఎం కేసీఆర్‌కు రుణ పడి ఉంటరు. ఈసారే కాదు, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కేసీఆర్‌కే మా ఓటు వేస్తాం.

**- రాజన్న, రైతు, అలంపూర్**

## 10 హెచ్‌పీ మోటర్లు సాధ్యమయ్యే పనేనా?



బోరు బావులకు 10 హెచ్‌పీ మోటర్ ఏలా సాధ్య మవుతుంది. ఇంత సోయి లేకుండా కాంగ్రెసో ళ్లు మాట్లా డుతున్నారు. అసలు 10 హెచ్‌పీ మోటర్లకు భూగర్భజా లాలు సహకరిస్తాయా? ఇంత అంటే ఇంత కూడా వ్యవసా యం పై, రైతులపై అవగాహన లేనివా ళ్లకు పాలన అప్పగిస్తే ఇంక మా పని అయిపోయిన ట్లే. ఇప్పుడు బీఆర్ఎస్ సర్కార్ ఇస్తున్న 24 గంటల కరెంటుతో పంట లు మంచిగ పండించుకుంటున్నం. గతంల కాంగ్రెస్ ఉన్నప్పుడు కరెంట్ మంచిగ ఇయ్యకుండే.. ఇప్పుడు వాళ్లే 3గంటల కరెంట్ చాలంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లతో రెండు, మూడుగంటల్లోనే పొలాన్ని తడపొచ్చని అంటున్నరు. ఇది సాధ్యం కాని పని. ఎందుకం టే వ్యవసాయబోర్లకు కేవలం 5 హెచ్‌పీ మోటర్లే బిగించుకుంటరు. 10హెచ్‌పీ మోటర్లతో నీటిని గుంజితే ఒక్కసారిగా బోర్లలో నీళ్లు ఇంకిపోతయ్. ఇది రైతులతో సాధ్యమయ్యే పనికాదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మాకు మళ్లీ కష్టాలు తప్పవు. గతంలో పడిన కష్టాలను ఈ తొమ్మిదేళ్లలో పూర్తిగా మర్చిపోయాం. కాంగ్రెస్‌కు ఓటేసి మళ్లీ గుర్తుకు తెచ్చుకోలేం. అధికారం కోసం కాంగ్రెసోళ్లు ఏది పడితే అది మాట్లాడుతున్నారు. ఆ మాటలు వింటుంటే నవ్వొస్తుంది. ఒక్కసారి అధికారం ఇవ్వండని అడుగుతున్నరు. మరి ఇన్నేండ్లు ఏం చేసింద్రు. అలా అడగడానికి సిగ్గుండాలి. మేము మళ్లీ మోసపోవ డానికి సిద్ధంగా లేం. కచ్చితంగా కారు గుర్తుకు ఓటేసి, వేయించి కేసీఆర్‌కు అండగా ఉంటాం.

**- దుర్గానాయక్, పూజారితండా, కేటీదొడ్డి మండలం**

## మూడుగంటల్లు సరిపోతది..?



24గంటలు కరెంటిస్తే పొలానికి ఎప్పుడైనా వెళ్లి పంటలు తడి పెట్టుకుంటం. నిరంతరం కరెంటిస్తేనే వీలైనప్పుడు నీళ్లు పెట్టుకోవచ్చు. అట్లా చేస్తే ట్రాన్స్‌ఫార్మర్లపై లోడు పడదు. సీఎం కేసీఆర్ ఏం చేసినా ఆలోచించి చేస్తరు. గీ కాంగ్రెసోళ్లు చెప్పినట్లు మూడుగంటల కరెంటిస్తే రైతులకు మళ్లీ కష్టాలు మొదలైనట్లే. మా నోట్లో మట్టి కొట్టినట్లయితది. 10 హెచ్‌పీ బిగిస్తే మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు పాడైపోతయ్. రిపేర్లు చేయించాలంటే ఖర్చు తడిసి మోపెడవుతది. వ్యవసాయం ఎట్ల చేస్తరనేది కాంగ్రెస్ నాయకులకు ఎరకలేదు. రూ.లక్ష పెట్టి కొత్త మోటర్లు బిగించడం కుదరదు. రైతులకు సీఎం కేసీఆర్ మంచి చేయడానికే చూస్తరు. ఇప్పడిప్పుడే వ్యవసాయంలో ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నం. పొలాలను బీళ్లుగా మార్చేందుకే కాంగ్రెస్ కుట్రలు చేస్తుంది.

**- వీరేశ్, రైతు, అయిజ మండలం**

## కరెంట్ జిమ్మిక్కులు చెప్పనలవి కాదు..



బావుల కింద సాగు చే సిన పంటలను కాపా డు కొనిక్కె రాత్రి పూట వెళ్లి నీరు పెట్టే పరిస్థితు లు మళ్లీ రావొద్దని కోరుకుం టా. రాత్రిపూట ఇచ్చే కరెంట్‌తో పంటకు నీళ్లు పారించనిక్కె ఇరుకైన బం డ్ల బాటలో వెళ్లాలంటే భయం. అన్నింటినీ ఎది రించి బావి కాడికి పోతే కరెంట్ చేసే జిమ్మిక్కు లు చెప్పనలవికాదు. చేనుకు, బావికి చాలా దూరం. మోటర్ వేసి పొలంల మడువ తిప్పునిక్కె పోయేసరికి కరెంట్ పోయేది. మళ్లీ మోటర్ ఆన్ చేయడం మడువ కాడికి పోవడం, ఇలా నాలుగైదు సార్లు వెళ్లి వచ్చేసరికి రాత్రి కరెంట్ అయిపోయేది. ఒకవేళ పగటి కరెంట్‌కు నీరు పారిద్దామంటే మోటర్లన్నీ ఒకేసారి ఆన్ చేయడంతో కొన్ని ఎత్తుకునేవి కాదు. దీంతో నానా ఇబ్బందులు పడేవాళ్లం. ఇలాంటి పరిస్థితుల్లో చాలాసార్లు పంటల దిగుబడి ఆశించనంతగా రాలేదు. నష్టం వచ్చిన సందర్భాలూ ఉన్నాయి. ఇలా కష్టాలు నష్టాలు పడ్డ మేము బావిలోని నీళ్లు ఎకరానికి సరిపోతే అరెకరం మాత్రమే సాగు చేసేవాళ్లం. ఎందుకంటే మావి ఎర్రగరపనేలలు. నీటి తడులు ఎక్కువ పెట్టాల్సి ఉంటుంది. అప్పట్లో లోవోల్టేజీ సమస్యతో మోటర్లు ఎక్కువగా కాలిపోయేవి. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు. నీటి లభ్యతను బట్టి సాగు విస్తీర్ణం చేసుకోవచ్చు . నీల్లు పారించడానికి రాత్రి పూట పోయే పనిలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కరెంట్ అస్సలు ఉండదు అన్న ఆంధ్రా పాలకులకు ఈర్ష్య కలిగేలా మన ముఖ్యమంత్రి నిరంతర విద్యుత్‌నందిస్తూ రైతుల కష్టాలు తీర్చిండు.

**- శివశంకర్, కొత్తదేవరపల్లె, ఇటిక్యాల మండలం**

## ఎవుసం గురించి కాంగ్రెసోళ్లకు తెల్వదు..

సాగుకు మూడుగంటల కరెంట్ సాలు, రైతులు 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని కాంగ్రెసోళ్లు జెప్పడం సూస్తుంటే వారికి ఎవుసం అంటే ఏంటో తెల్వదనిపిస్తాంది. మూడుగంటల కరెంటిస్తే ఎకరా పైరు కూడ పారదు. గీ లెక్కన ఎకరా పైన పైర్లు ఉన్న రైతులు మూడుగంటల కరెంట్‌కు ఎంత సేను పారిచ్చుకునాలా? గప్పుడు టీడీపీ, కాంగ్రెసోళ్ల కాలంలో కరెంట్ ఎప్పుడొస్తుండె నో.. ఎప్పుడు పోతుండెనో ఎవ్వరికి తెల్వదు. సీఎం కేసీఆర్ సార్ 24 గంటల కరెంటే కరెక్ట్. పగలు రాక రేత్రి రాక రాతిరి యాలల్లో రైతులెందరో కరెంట్ షాక్‌కు, పాముకాటుకు గురై సచ్చింద్రు. గిప్పుడు ఆ పరిస్థితి ఉందా? రైతులు మధ్యాహ్నం యాలల్లోనే పైర్లకు నీళ్లు పారించుకుంటూ రాత్రి యాళ వరకు ఇండ్లకొచ్చి పిల్లాపాపలతో గడుపుతున్నరు. గప్పుడు రైతు రాత్రి సేనికి పోతే పొద్దున వరకు ఇంటికొచ్చే నమ్మకం లేదు. కరెంట్ సంగతిలో కేసీఆర్‌కు మించి ఎవ్వర్ జెయ్యలె బరాబర్‌గ.

**- ఆంజనేయులు, రైతు, బలిగేర, గట్టు మండలం**

